**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10.01.2019.**

## <u>మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునకు జరిమానా విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.30/ 2015 సెక్షన్ 448, 323, 354(బి) ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన విజయవాడ, వించ్‌పేటకు చెందిన షేక్ హుష్రఫ్(29)పై ది.10.12.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు రూ.3,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసుకు సంబంధించి విజయవాడ, మహంతీపూరంకు చెందిన ఒక మహిళను ది.07.02.2015న మధ్యహ్నం 1.30 గంటల సమయంలో తన భర్త ఇంటిలో లేని సమయంలో పై నిందితుడు అమె ఇంటికి వెళ్ళి ఆమెను ఇంటిలో బందించి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి చేతులతో కొటడం జరిగింది. అంతట ఆ మహిళ కేకలు వేయగా చుట్టుప్రక్కలవారు వచ్చి తలుపులు తీయ్యమని చెప్పినా తీయ్యలేదు అంతట తనభర్త వచ్చిన తరువాత నిందితుడు తలుపులు తీసి తన భర్తనుకూడా చేతులతో కొట్టి అక్కడ నుండి పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ శ్యామ్‌సుందర్ గారు కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, వించ్‌పేటకు చెందిన షేక్ హుష్రఫ్(29)ను ది.09.02.2015న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా విజయవాడ, వించ్‌పేటకు చెందిన షేక్ హుష్రఫ్(29)పై కోర్టులో నేరం రుజువైనందున 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.10.01.2019న నిందితునకు రూ.3,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఆరుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---